

## ట్రినిటీ విద్యార్థుల విజయభేరి

విద్యార్థులను అభినందిస్తున్న ట్రినిటీ ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

- రాష్ట్ర స్థాయి ర్యాంకులు కైవసం
- విద్యార్థులను అభినందించిన ట్రినిటీ ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. 29 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు కైవసం చేసుకున్నారు. మరో 24 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 40 మంది విద్యార్థులు 9.7 జీపీఏ సాధించారు. 28 మంది విద్యార్థులు 9.5 జీఏపీ, 29 మంది విద్యార్థులు 9.3 జీపీఏ, 28 మంది విద్యార్థులు 9.2 జీపీఏ, 20 మంది విద్యార్థులు 9.0 జీపీఏ పొందారు. అత్యుత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పెద్దపల్లిలోని పాఠశాలలో ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన బోధనలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఖ్యాతి తీసుకురావాలనే లక్ష్యంతో నాలుగు దశాబ్దాలుగా తమ విద్యాసంస్థలు పని చేస్తున్నాయని చెప్పారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.



## భగవతి ఆర్విన్ ట్రీ

విద్యార్థులతో చైర్మన్ బీ రమణారావు

కమాన్ చౌరస్తా, ఏప్రిల్ 30 : భగవతి ఆర్విన్ ట్రీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ బీ రమణారావు పేర్కొన్నారు. అందులో జీ రేవంత్ రెడ్డి, వీ ప్రణతి, టీ కీర్తన, డీ శ్రీవాణి, పీ సాత్విక, టీ సంతోష్ 10 జీపీఏ సాధించారని చెప్పారు. అనంతరం ఆయన కరెస్పాండెంట్ విజయలక్ష్మితో కలిసి విద్యార్థులను అభినందించారు.



## పారమిత ప్రతిభ

విద్యార్థులతో పాఠశాలల అధినేత డాక్టర్ ఈ ప్రసాదరావు

కమాన్ చౌరస్తా, ఏప్రిల్ 30 : పదో తరగతి వార్షిక ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. 210 మంది విద్యార్థులకు గానూ 24 మంది 10 జీపీఏ, 20 మంది 9.8 జీపీఏ సాధించారు. 37 శాతం విద్యార్థులు 9.5శాతం, 61 శాతం 9 జీపీఏ ఆపై, 85 శాతం విద్యార్థులు 8 జీపీఏ పొందారు. విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఈ ప్రసాద రావు, డైరెక్టర్లు అభినందించారు.

# పది ఫలితాల్లో సిరిసిల్ల టాప్ 3

- కరీంనగర్ ఏడు, పెద్దపల్లికి ఎనిమిదో స్థానం
- పదకొండో స్థానంలో జగిత్యాల
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బాలికల హవా

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా టాప్ టెన్‌లో నిలించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా మూడో స్థానం, కరీంనగర్ ఏడో స్థానం, పెద్దపల్లి ఎనిమిదో స్థానం సాధించగా, జగిత్యాల 11వ స్థానం దక్కించుకున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 6,470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 6,358 మంది (98.27శాతం) ఉత్తీర్ణత సాధించారు. కరీంనగర్ జిల్లా నుంచి 12,555 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 12,134 మంది (96.65 శాతం) ఉత్తీర్ణత సాధించారు. పెద్దపల్లి జిల్లా నుంచి 7,716 మంది పరీక్ష రాయగా.. 7,432 మంది (96.32 శాతం) ఉత్తీర్ణత నమోదు చేశారు. ఇక జగిత్యాల జిల్లా నుంచి 11,380 మంది పరీక్ష రాయగా, 10,898 మంది (95.76 శాతం) ఉత్తీర్ణత నమోదు చేశారు.

### బాలికలదే పైచేయి

పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి జిల్లాలో బాలికలే పైచేయి సాధించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాలురు 97.43 శాతం కాగా, బాలికలు 99.03 శాతం ఉత్తీర్ణతతో ముందు నిలిచారు. కరీంనగర్ జిల్లాలో బాలురు 95.85 శాతం కాగా, బాలికలు 97.55 శాతంతో పైచేయి సాధించారు. పెద్దపల్లి జిల్లాలో బాలురు 95.20 శాతం కాగా, బాలికలు 97.45 శాతంతో ముందుంజలో నిలిచారు. జగిత్యాల జిల్లాలో బాలురు 94.90 శాతం కాగా, బాలికలు 96.62 శాతంతో పైచేయి సాధించారు.

### సర్కారు విద్యార్థుల సత్తా

పది ఫలితాల్లో సర్కారు పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. కొత్తపల్లి మండలం ఎలగందుల మోడల్ విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించగా, అందులో ఆరుగురు 10 జీపీఏ, ఐదుగురు 9.8 జీపీఏ సాధించారు. 10 జీపీఏ సాధించిన బాకారపు అఖిల, కొండపల్లి సారథి, నర్సింగోజు దేవిశ్రీ సత్య, పెందోట సృజనశ్రీ, పురుషోత్తం ఐశ్వర్య, తాటికొండ అశ్వితతోపాటు ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వీ సరిత, డీఈవో జనార్దన్‌రావు, ఎంఈవో మధుసూధనాచారి, అధ్యాపకులు అభినందించారు. అలాగే కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, అందులో 9.8 జీపీఏ సాధించిన ఈ సాయితేజను డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

### 17లోగా సప్లిమెంటరీ ఫీజు చెల్లించాలి

పది ఫెయిలైన విద్యార్థులు ఈ నెల 17వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించాలని కరీంనగర్ డీఈవో జనార్దన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపరాధ రుసుం ₹50తో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు చెల్లించవచ్చని, రీకౌంటింగ్ కోసం సబ్జెక్ట్‌కు ₹500, రీ వేరిఫికేషన్ కోసం ₹1000 ఫీజును 15వ తేదీలోగా చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని చెప్పారు. అలాగే, ఉత్తమ ఫలితాలను సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను, బోధన, బోధనేతర సిబ్బందికి, 100 శాతం ఫలితాల సాధనకు కృషి పాఠశాలకు శుభాకాంక్షలు తెలిపారు.



## అల్ఫోర్స్ ప్రభంజనం

విద్యార్థులతో కలిసి విజయసంకేతం చూపుతున్న విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి

కమాన్ చౌరస్తా, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 135 మంది విద్యార్థులు 10 జీపీఏ, 139 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 113 మంది విద్యార్థులు 9.7 జీపీఏ సాధించారు. ఈ విషయాన్ని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది అల్ఫోర్స్ విద్యా సంస్థలు అని చెప్పారు. మొత్తం 1140 మంది విద్యార్థుల్లో 747 మంది 9 జీపీఏ, ఆపై సాధించడం తమ విజయమని చెప్పారు.



## సిద్ధార్థ జయభేరి

విద్యార్థులతో కలిసి విజయసంకేతం చూపుతున్న డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి

కమాన్ చౌరస్తా, ఏప్రిల్ 30 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మంకమ్మతోట, భగత్‌నగర్ సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు జయభేరి మోగించారని విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. 32 మంది విద్యార్థులు 10 జీపీఏ, 21 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 176 మంది 9 జీపీఏ ఆపై సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. అందులో భగత్‌నగర్ క్యాంపస్ నుంచి 101 మంది విద్యార్థులకు గాను 19 మంది 10 జీపీఏ, మంకమ్మతోట క్యాంపస్ నుంచి 206 మందికి గాను 13 మంది 10 జీపీఏ సాధించారని చెప్పారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 99 శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారని చెప్పారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులతో కలిసి విజయచిహ్నం చూపుతున్న చైర్మన్ శ్రీనివాస రావు

## సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రతిభ

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 30 : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతినగర్ సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో గర్రెపల్లి సాత్విక రాణి 10 జీపీఏ సాధించినట్లు పాఠశాల చైర్మన్ సీహెచ్ శ్రీనివాస రావు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విదార్థులను డైరెక్టర్ నీలిమతో కలిసి ఆయన అభినందించారు.

## మానేరు జయకేతనం

విద్యార్థులతో కలిసి విజయచిహ్నం చూపుతున్న విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి



కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 30 : పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, అందులో అయిజా రెహానాజ్, బింగి సన్విత, వహీదున్నీస్సా, బీ అక్షయ, జే జాహ్నవి, ఎన్ అక్షయ, కే దీపాన్విత 10 జీపీఏ సాధించారు. అదే విధంగా 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 12 మంది 9.7, 15 మంది 9.5 జీపీఏ పొందారు. 66 మంది 9పై జీపీఏ సాధించారు. కరీంనగర్‌లోని పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. కరీంనగర్‌లో 38 ఏండ్లుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని చెప్పారు. తమ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలిచారని గుర్తు చేశారు. ఇటీవల వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు స్టేట్‌ర్యాంక్‌ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేతతో పాటు డైరెక్టర్లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డి, ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.





